# పంట స్వతహాగా అమ్ముకునే హక్కు లేదా?



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 05 మే, 2026 | పేజీలు :08

## హాస్టల్స్, పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ * అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**ప్రజాపక్షం/హనుమకొండ:** జిల్లాలోని వివిధ గురుకుల హాస్టల్స్ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరైన నిధులతో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాంఘిక, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంజూరైన నిధులు, ప్రతిపాదిత పనులు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పురోగతిపై అధికారులు వివరాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరైన నిధులతో వెంటనే టెండర్లు పిలిచి అభివృద్ధి పనులను ప్రారంభించాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టల్స్‌లో మరమ్మతు పనులను సంబంధిత యజమానులతో సమన్వయం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి గురుకులాలు, పాఠశాలల్లో అన్ని మరమ్మతులు, మౌలిక వసతుల పనులు పూర్తవ్వాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం కోసం తాగు నీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఈఈ సైదులు రెడ్డి, ఈడబ్ల్యుఐడీసీ కన్సల్టెంట్ నరేందర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నిర్మల, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, వివిధ గురుకులాల అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో టిపిసిసి అధ్యక్షుడి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబుతో కలిసి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకుని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన రాజగోపురం వద్ద వారికి ఆలయ సాంప్రదాయాలతో అర్చక బృందం ఆధ్వర్యంలో మర్యాదపూర్వక స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛరణాల మధ్య స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శుభానంద అమ్మవారిని దర్శించుకున్న వారికి దేవస్థానం చైర్మన్ మోహన్ శర్మ స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్, స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్లు ఎనమంద్ర వామన్ రావ్, గుండాల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు గందెసిరి సత్యనారాయణ, జలవంచ సీతారాం, సు ంకరి సీతయ్య, కుంభం పద్మ, శ్యాంసుందర్ దేవ్డా తదితర ధ ర్మకర్తలు,ఆలయ ఈఓ శెనిగల మహేష్,సిబ్బంది పాల్గొన్నారు.


## నాలుగు రెట్లు పరిహారం చెల్లించాలి

**చిన్న కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాథమిక సర్వేను రద్దుచేసి రీ సర్వే నిర్వహించాలి* 2013 భూ సేకరణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి *భూ నిర్వాసితుల డిమాండ్, కలెక్టర్‌కు వినతి పత్రం**



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువను సవరించి రైతుల మధ్య ప్రస్తుతం నడిచే క్రయవిక్రయాలు (అమ్మకం కొనుగోలు) అనుగుణంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నాలుగురెట్లు విలువ చెల్లించాలని భూసేకరణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, చిన్న కాళేశ్వరం ఇరిగేషన్ కాలువల నిర్మాణం కింద పోయే మహాముత్తారం మండలానికి చెందిన 14 గ్రామాల భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు 14 గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. చిన్న కాళేశ్వరం ఇరిగేషన్ కాల్వల నిర్మాణంలో భాగంగా ప్రాథమిక సర్వే నిర్వహించే క్రమంలో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వని కారణంగా అనేక అవకతవకలు జరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సంబంధం లేకుండా సర్వే నిర్వహించడం వల్ల అనేకమంది రైతుల పేర్లు భూసేకరణ లిస్టులో నమోదు కాలేదని రైతుల నుంచి ఎక్కువ విస్తీర్ణాన్ని సేకరించి తక్కువ భూవిస్తీర్ణమే భూసేకరణ లిస్టులో నమోదు చేశారని ,భూమి సేకరించగా వ్యవసాయానికి నిరుపయోగంగా మిగిలినటువంటి భూమిని కూడా పరిగణలోకి తీసుకొని దానికి నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ చాలా తక్కువ ఉండడం వలన రైతులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని ఆ రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువను సవరించి రైతుల మధ్య జరుగుతున్న క్రయవిక్రయాలకు (అమ్మకాలు కొనుగోలు) కనుగుణంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ( ప్రస్తుత ధర 16 లక్షల నుండి 20 లక్షల వరకు రైతుల మధ్య నడుస్తుంది) దీనికి నాలుగు రెట్లు చెల్లించాలని ఈ విశయాల పైన, సరైన స్పష్టత రావాలని అభ్యంతరాలు వ్యక్తం చేయగా ఏ విషయం పై కూడా అభ్యంతరాలను నివృత్తి చేసే విధంగా గ్రామ సభలో అధికారులు మాట్లాడలేదని ఆ రైతులు వాపోయారు, అదే విషయంపై జిల్లా కలెక్టర్ కు అందజేసి వారి డిమాండ్స్‌ని కలెక్టర్ కి వివరించారు. రైతు నుంచి సేకరించిన పూర్తి విస్తీర్ణానికి పరిహారం చెల్లించాలని, రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువను రైతుల మధ్య న డుస్తున్న క్రయవిక్రయాల ధరకు సమానం చేసి నాలుగు రెట్లు చెల్లించాలని అన్నారు. ఈ విషయాల పట్ల స్పష్టత రాకుండా పనులు ప్రారంభిస్తే ఊరుకునేదే లేదని , భూములు కాలువల నిర్మాణం కోసం ఇవ్వమని తెగేసి చెప్పారు.ఈ కార్యక్రమంలో పోలం రాజేందర్, పోలరం సర్పంచ్ అంబాల రాజబాబు, వేల్పుల తిరుపతి, వేల్పుల వెంకటి, ముక్కెర శ్రీకా ంత్, ముక్కిర లక్ష్మి నారాయణ, చీరాల జగపతిరావు, వేముల లింగ య్య, వేముల శ్రీనివాస్, వజినలల్లి గ్రామ సర్పంచ్ పరిషవేణి మహేష్, పోలం మల్లయ్య, పొలం రాజ్ కుమార్, రామినేని సురేందర్, గౌరిగ కి రణ్ కుమార్, పండరి పద్మ, గౌరిగ పద్మ, పోలం పోచయ్య, మంద శ్రీ ను, ఆతుకూరి శ్రీదర్, మహా ముత్తారం మండలంలోని 14 గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు ఉన్నారు.

## పాదచారులు నడిచే పరిస్థితి లేదు



**ఫుట్ పాత్‌లను ఆక్రమించిన వ్యాపారులు *పట్టించుకోని పాలనాధికారులు**

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండలం లోని పసర గ్రామంలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు దీని తో పాదచారులు రహదారి మీద నడవాలి లే దా నిలవాలి తప్ప ఫుట్‌పాత్ కనపడదు. గత స ంవత్సరం పంచాయతీకార్యదర్శి వ్యాపారులందరికి నోటీసులు జారీ చేసి గడువులోగా ఫుట్ పాత్‌లను ఖాళీ చేయాలని అన్నారు. మళ్లీ ఇం తవరకు దానిపై ఎలాంటి స్పందన లేకపోయి ంది. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ విభాగం స్పందించి పాదచారులకు అనుకూలంగా ఉం డే విధంగా తయారు చేయాలని పసర ప్రజలు కోరుకుంటున్నారు. ఏళ్ల తరబడి వ్యాపారము నేషనల్ హైవే పక్కన డ్రైనేజీలపై శాశ్వత నిర్మాణాలు చేపడుతూ అభివృద్ధికి ఆటంకంగా త యారవుతున్నారని వ్యాపారులు కూడా విచక్ష ణతో ఆలోచించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్వచ్ఛందంగా ఫూట్‌పాత్‌ను ఖాళీ చేసి సహకరించాలని ప్రజలు అంటున్నారు. ఈ విషయంలో రాజకీయాలు చేయకుండా అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాల ని నూతనంగా ఎన్నికైనా పంచాయితీ పాలక వర్గం చిత్తశుద్ధితో ఈ పనిని పూర్తి చేసి ప్రజలు మన్ననలను పొందాలని కోరుకుంటున్నారు.

**వెంటనే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాము:వెంకయ్య జిల్లా పంచాయతీ అధికారి**

దీనిపై వ్యాపారస్తులకు వెంటనే నోటీసులు జా రీ చేసి చర్యలు చేపడుతాం. వ్యాపారస్తులు కూ డా స్వచ్ఛందంగా పంచాయతీ అధికారులకు సహకరిస్తారని అశిస్తున్నాను. తక్ష ణమే ఫుట్ పాత్ ఖాళీ చేసే ప్రక్రియను ప్రారంభిస్తాను. పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ పాలకవర్గంతోచర్చించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వ పరంగా కార్యాచరణను ప్రారంభిస్తాం.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు: టిఎన్ జిఓస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్,టిఎన్ జిజిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన సందర్భంగా పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలపడం జరిగినది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రధాన డిమాండ్లు పిఆర్ సి,ఆరోగ్య రక్షణ కార్డులు,పాత పెన్షన్ పునరుద్ధరణ, పెండింగ్ బకాయిల చెల్లింపులతో పాటు జేఏసి తరపున ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్ల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేసిన రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ లకు అభినందనలు తెలియజేశారు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి సానుకూలంగా స్పందన వచ్చిన



సందర్భంగా ఐదవ తేదీ నాడు తలపెట్టిన సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమాన్ని రద్దు పరిచినట్టు తెలియజేశారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తున్నారని వారికి జిల్లా ఉద్యోగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ వి శ్రీనివాస్,జిల్లా టీ ఎన్ జి ఓస్ కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్ ,గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్ , కత్తి రమేష్,కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, సారంగపాణి, లక్ష్మీప్రసాద్,పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సీతారాం, జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## లోహితలో కుటుంబ కలహాల సెగ

**ప్రజాపక్షం / సంగెం :** కుటుంబంలో ఆస్తి పంపకాలు జరిగాయి. తండ్రి పోషణకు కావాల్సినవన్నీ ఇచ్చారు.అయినా ఆ కుటుంబంలో ప్రశాంతత లేదు.కారణం..తండ్రిని అడ్డుపెట్టుకుని కొందరు చేస్తున్న రాజకీయమే అని బాధితులు గొల్లుమంటున్నారు.సంగెం మండలం లోహిత గ్రామంలో బోనగాని వీరమల్లు కుటుంబ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.కుమారులు వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ కథనం ప్రకారం. .2020 లోనే గ్రామ పెద్దల సమక్షంలో సయోధ్య కుదిరింది.తండ్రికి ఎకరం భూమి, ఇల్లు,నగదు ఇచ్చి గౌరవంగా చూసుకుంటున్నారు .అయితే, మధ్యలో ప్రవేశించిన అక్కబావలు తండ్రిని తమ గుప్పిట్లోకి తీసుకున్నారని, వారి స్వార్థం కోసం వృద్ధుడిని రెచ్చగొడుతూ తమపై తప్పుడు ఫిర్యాదులు చేయిస్తున్నారని కుమారులు ఆరోపించారు.కన్నతల్లి కడచూపుకు కూడా నోచుకోకుండా చేశారు అంటూ బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.తల్లి అనారోగ్యంతో మరణించినా తమకు కనీసం సమాచారం ఇవ్వకుండా,అత్యంత రహస్యంగా అంత్యక్రియలు కానివ్వడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని వారు వాపోయారు.తండ్రిని తమ వద్దకు రానివ్వకుండా బందీగా ఉంచుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమ తండ్రిని తమకు అప్పగించాలని,ఇతరుల ప్రమేయం లేకుండా తమ కుటుంబాన్ని ప్రశాంతంగా ఉండనివ్వాలని వారు కోరుతున్నారు.సోమవారం సంగెం తహసీల్దార్‌ను కలిసి గోడును వెళ్లబోసుకున్నారు .అధికారులు స్పందించి విచారణ జరిపి తమకున్యాయంచేయాలనిడిమాండ్ చేశారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శిగా కౌటిల్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మారం రెడ్డి కౌటిల్ రెడ్డి నియామకమయ్యారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం నియామక ఉత్తరువులు జారీ చేశారు.ఈ సందర్భంగా కౌటిల్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకాన్నికి సహకరించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకటరామి రెడ్డి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఈ. వీ. శ్రీనివాసరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంబిబిఎస్ పట్టా పొందిన రమ గాయత్రికి సర్పంచ్ సన్మానం

**ప్రజాపక్షం / హసన్ పర్తి :** హసన్ పర్తి మండలం మల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన రామా రవి వసంత రెండో కుమార్తె రమా గాయత్రి ఎంబిబిఎస్ పట్టా పొందిన సందర్భంగా మల్లారెడ్డిపల్లి గ్రామ



సర్పంచ్ గాజు కృష్ణవేణి యుగంధర్ యాదవ్, గ్రామపంచాయతీ పాలకవర్గం ఉప సర్పంచ్ ఒంటెల కుమారస్వామి, గ్రామ ప్రజలు ఆశ వర్కర్లు ఏఎన్ఎం అభినందనలు తెలిపి సన్మానించడం జరిగింది. మల్లారెడ్డి పల్లె గాజు కృష్ణవేణి యుగంధర్ యాదవ్ మాట్లాడుతూ ఎంతో మంది యువత రామా గాయత్రి ని ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ఉన్నత విద్యను అభసించి మంచి పేరు తల్లిదండ్రులకు మరియు ప్రజాసేవ మీయందు పాత్ర పోషించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉండే ప్రజరిగింది. ఈ కార్యక్రమంలో పాలక సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వం బిల్డర్లకు అండగా నిలవాలి

**ప్రజాపక్షం/కాజీపేట :** ప్రభుత్వం బిల్డర్లకు అండగా నిలవాలని, దేశాభివృద్ధిలో కాంట్రాక్టర్లది కీలకపాత్ర పోషిస్తున్నారని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు రవీంద్ర త్యాగి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు విషయంలో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. హనుమకొండ జిల్లా మడికొండలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన బీఐఏ వరంగల్ చాప్టర్ ఇన్ స్టాలేషన్ , జాతీయ ఉపాధ్యక్షుడు వేముల సత్యమూర్తి సన్మాన సభ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ గుండు సుధారాణి, పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు, ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, మాజీ ఎంఎల్ఏలు ఆరూరి రమేష్, వన్నాల శ్రీరాములు, మాజీ జడ్పీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు, బీఏఐ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వరంగల్ చాప్టర్ ఛైర్మన్ మనోజ్, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, సత్యమూర్తి బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ల ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టి కి తీసుకుపోతానని, త్వరలోనే బీఏఐ ప్రతినిధి బృందానికి సీఎం అపాయింట్ మెంట్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. సత్యమూర్తి తో తనకు ఉన్న అనుబంధాన్ని




గుర్తుచేసుకున్నారు. వర్ధన్నపేట ఎంఎల్ఏ కెఆర్ నాగరాజు మాట్లాడుతూ బీఏఐ కి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ వరంగల్ నగర అభివృద్ధిలో బిల్డర్ల పాత్ర అనిర్వచనీయమైనది అన్నారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ గా సత్యమూర్తి తనకు ఆదర్శమని అన్నారు. మాజీ ఎంఎల్ఏ అరూరి రమేష్ మాట్లాడుతూ వేముల సత్యమూర్తి తనకు కాంట్రాక్టర్ గా ఓనమాలు నేర్పించాడని, ఆయన సహాయంతోనే తాను కాంట్రాక్టర్ గా నిలదొక్కుకున్నానని చెప్పారు.వన్నాల శ్రీరాములు, సాంబారి సమ్మారావులు మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి చెందిన సత్యమూర్తి జాతీయ ఉపాధ్యక్షుడు కావటం గర్వకారణమని అన్నారు. సత్యమూర్తివాణి దంపతులను సన్మాన కార్యక్రమానికి హాజరైన వారంతా సత్కరించారు.

## ప్రజావాణి వినతులను వారం రోజుల్లో పరిష్కరించాలి

**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలను వివరించగా, కలెక్టర్ సంబంధిత అంశాలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న అర్జీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, వారం



వారీగా వినతులను పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఎక్కువ సంఖ్యలో వినతులు వచ్చే శాఖలు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు మొత్తం 143 వినతులను సమర్పించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/హనుమకొండ :** ఈ నెల 7వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దాదాపు 50కోట్ల విలువైన విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచరలో 132/33 కేవి సబ్ స్టేషన్, చిల్పూర్ మండలం కొండాపూర్, జఫర్ గడ్ మండలం సాగరం, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామాలలో 33/11కేవి సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం, చిల్పూర్ మండలం లింగంపల్లి, పల్లగుట్ట, నష్కల్ గ్రామాలలో 33/11కేవి సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమర్క శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. నేపథ్యంలో చిల్పూర్ మండలం పల్లగుట్ట వద్ద 5వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సభ ఏర్పాటు కోసం స్థల పరిశీలన, చేయాల్సిన ఏర్పాట్లను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. 5వేల మందితో నిర్వహించనున్న సభకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం నుండి తల్లీ బిడ్డలను కాపాడిన వాకర్స్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా కాజీపేట మార్కెట్ ఏరియా కు చెందిన రాజ్యలక్ష్మి (30) తన చిన్న కూతురుతో ఆత్మహత్య చేసుకొనుటకు వడ్డేపల్లి చెరువు కు రాగా వడ్డేపల్లి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సకాలంలో గమనించి కాపాడారు. సోమవారం ఉదయం వడ్డేపల్లి ట్యాంక్ బండ్ పై జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.కాజీపేట మార్కెట్ ఏరియాకు చెందిన భాగ్యలక్ష్మి కి ఇద్దరు కూతుళ్లు ఉండగా తన భర్త తరుపు వాళ్ళు నిరంతరం ఆమెను ఇద్దరు కూతుళ్లే పుట్టారని హింసకు గురి చేస్తున్నట్లు భాగ్యలక్ష్మి వాపోయారు. దీంతో జీవితం పై విరక్తి చెంది వడ్డేపల్లి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంటానని చిన్న కూతురుతో కలిసి వచ్చినట్లు సదరు మహిళ తెలిపారు. వారిని వడ్డేపల్లి వాకర్స్ నాయకులు మహేందర్ రెడ్డి చూసి వెంటనే పాడి ప్రకాష్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రంగారావు, ఇతర వాకర్స్ సహకారంతో ఆ మహిళను తీసుకువచ్చి ఆమెకు తగిన దైర్యం చెప్పారు. పాపకు వాటర్ బాటిల్, బిస్కెట్ ప్యాకెట్ ఇచ్చి కాజిపేట్ పోలీస్ వారికీ సమాచారం అందించారు.దీంతో కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి ఆదేశాలతో కాజీపేట పోలీసులు ఇక్కడికి చేరుకుని మహిళకు దైర్యం చెప్పి అక్కడినుండి ఆమె ఇంటికి తరలించారు.

## రైతు సంక్షేమ వారోత్సవాలు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే,4,నుండి మే,9, వరకు రైతు సంక్షేమ వారోత్సవాలు వ్యవసాయ శాఖలో నిర్వహించ బడుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం వ్యవసాయ అధికారి ముంజ మహేష్ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం రైతు వేదికలో నేల ఆరోగ్యం, మట్టి పరీక్షల ప్రాధాన్యత, సమగ్ర ఎరువుల యాజమాన్యం, మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్న వరి రకాల సాగు మరియు సేంద్రియ విత్తనాలు వ్యవసాయం, నానో ఎరువుల ప్రాధాన్యత, వ్యవసాయ రంగంలో డ్రోన్ ల ప్రాముఖ్యత వంటి విషయాలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి, కంతనపల్లి సర్పంచ్ చింత చంద్రయ్య రైతులు పాల్గొన్నారు. రైతు సంక్షేమ వారోత్సవాలలో భాగంగా 5,6,7 వ తారీకులలో హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెగా రైతు మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ మేళాలో వివిధ కంపెనీల యంత్రాలు, వివిధ కంపెనీల విత్తనాలు మరియు కొత్త సాంకేతిక పద్ధతులు, నిపుణులచే శిక్షణ కార్యక్రమాలు మరియు 150, స్టాల్లలో వివిధ కొత్త అధునాతన పద్ధతులు రైతులకు ప్రదర్శన కొరకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, కావున కన్నాయిగూడెం మండలం నుండి 06/మే/2026 రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రెండు ఉచిత బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఆసక్తిగల రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమం విజయవంతం చేయగలరు. కన్నాయిగూడెం మండల వ్యవసాయ శాఖ అధికారి ముంజ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ల రుణాలు

**ప్రజాపక్షం / నల్లబెల్లి :**రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి పథకం కింద వంద శాతం సబ్సిడీతో ఆటోమెటిక్ కుట్టమిషన్లు అందించే స్వాగతిస్తూ పిరిమిత కాకుండా ఎస్సి ,ఎస్టీ ,బిసి మహిళలకు అందించాలని సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిఓకు ముఖ్యమంత్రికి చేరే విధంగా మోమెరాండం ఎఐసిటియు అనుబంధ అనుబంధ చేతివృత్తుదారుల సంఘం ఆధ్వర్యంలో అందజేశారు . ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు కత్తి రమా మాట్లాడుతూ సర్టిపికెట్ ఉన్నా వారికే కాకుండా కుట్ట పనిలో నిమగ్నమై ఉన్న ప్రతి మహిళకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు . మహిళ టైలర్లకు క్లాత్ ,స్టిచింగ్ మెటిరియల్ కోసం బ్యాంకు ద్వారా రుణాలు అందించాలని డిమాండ్ చేశారు . అనంతగిరి సినిత ,మంద కళ్యాణి ,కంపెల్లి భారత ,జంపాల లావణ్యా ,కీసరి అనిత ,యార రజిత ,అడ్డగట్ల భవాని ,వేముల నవ్య ,కోడురి సుప్రియ పాల్గొన్నారు .

## హుస్సేన్‌నాయక్‌ను కలిసిన మహేశ్వరి కుటుంబ సభ్యులు

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని తండా గ్రామంలో ఇటీవల కామాంధుల చేతుల్లో హత్యకు గురైన గుగులోత్ మహేశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లో జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్ రాథోడ్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వసుంధర్, కొత్తూరు ఉప సర్పంచ్ చిన్న శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో సంబురాలు



**ప్రజాపక్షం/జనగామ:**కేరళం రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపొందడంతో జనగామ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు జిల్లా పార్టీ కార్యాలయంలో సంబురాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంచారు. జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మి నారాయన నాయక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజల పక్షాణ ఉంటు పనిచేస్తుందని, అందుకే కేరళం ప్రజలు కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించారన్నారు. కేరళం గెలుపుతో దేశంలో కాంగ్రెస్ మరింతగా బలపడుతుందని, ఈ విజయం కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం, నూతన శక్తిని ఇస్తుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేరళంలో ప్రచారం చేయడం, ఇక్కడి పాలన విషయాలను ప్రజలకు తెలపడంతో ప్రజలు ఆశీర్వదించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త కరుణాకర్‌రెడ్డి, ఉడుత రవి యాదవ్, నూకల బాల్‌రెడ్డి, కీసర దిలీఫ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు జిల్లెల సిద్దారెడ్డి, ఎండి అన్వర్, కోశాధికారి సరభూ మధు, కార్యదర్శులు జొన్నగాని కిష్టయ్య, అర్జుల సుధాకర్‌రెడ్డి, లింగాల రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఓటమి వచ్చిందంటే ఇవిఎంలదే తప్పా?..

**ప్రజాపక్షం/నెక్కొండ:**ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడగానే రాజకీయ రంగస్థలం మరల పాత నాటకానికే తెరలేపింది. ఓటమి చవిచూసిన పార్టీ "ఈవీఎంలలో ఏదో జరిగింది... ఓటు చోరి జరిగింది..." అంటూ రేపటి నుండే దేశవ్యాప్తంగా కొత్త ప్రచార యాత్రలకు సిద్ధమవుతోంది. అయితే ఈ ఆరోపణలు ప్రజల్లో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ నవ్వులు పూయిస్తున్నాయి. ఎన్నికల ముందు "మా గెలుపు ఖాయం..ఇది ప్రజల తీర్పు" అంటూ మైదానంలో మొగించిన నేతలు, ఫలితాలు రాగానే "ఇది ఈవిఎంల కుట్ర" అంటూ స్వరాన్ని మార్చుకోవడం ఇప్పుడు రాజకీయాల్లో సాధారణ స్క్రిప్ట్‌గా మారింది. గెలిచినప్పుడు యంత్రాలు పవిత్రం..ఓడిపోయినప్పుడు అవే అనుమానాస్పదం..ఈ ద్వంద వైఖరిపై ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు. ప్రజల తీర్పు నచ్చకపోతే యంత్రాల మీద మోపేయడం ఎంత వరకు న్యాయం? అని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ఓటమి కారణాలను విశ్లేషించుకోవడం, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించడం వంటి రాజకీయ బాధ్యతలకంటే. ఈవిఎంలపై ఆరోపణలు చేయడం సులభ మార్గంగా మారిందని వారు సూచిస్తున్నారు. ఇది సోషల్ మీడియాలో అయితే వ్యంగ్యాల వర్షమే కురిపిస్తుంది. ఈవిఎంలకు కూడా ఓటు హక్కు ఇచ్చారా? ఎన్నికల ఫలితాలు కాదు, ఎమోషన్లనే హ్యాక్ అయ్యాయి! ముందు పార్టీని అప్‌డేట్ చేసుకోండి. తర్వాత యంత్రాలను చెక్ చేయండి! వంటి కామెంట్లు వైరల్ అవుతున్నాయి. రాజకీయ వర్గాల్లో మాత్రం మరో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఓటమి అంటే insrospection కాదు, investigation! అనే కొత్త ట్రెండ్ మొదలైందని పలువురు చమత్కరిస్తున్నారు. ప్రజల మధ్య పట్టు తగ్గిపోతే యంత్రాలపై అనుమానం పెంచడం ఒక రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇక రాబోయే రోజుల్లో ఈవిఎంలపై మరల ర్యాలీలు, నిరసనలు, ఆరోపణలు, తారాస్థాయి చేరే అవకాశం కనిపిస్తోంది. కానీ అసలు ప్రశ్న మాత్రం అలాగే ఉంది. ప్రజలు ఇచ్చిన తీర్పుని అంగీకరించలేక పోవడం పెద్ద సమస్య? లేక యత్రాలపై నెపం మోపడం సులభతర మార్గమా? ఎన్నికలు ముగిశాయి..కానీ రాజకీయ నాటకం మాత్రం క్లైమాక్స్‌కు ఇంకా చేరలేదు.

## ప్రతి ఒక్కరూ జన గణన స్వీయ నమోదు చేసుకోవాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**డిజిటల్ విధానంలో ప్రతి ఒక్కరు జనగణన స్వీయ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జనగణన స్వీయ నమోదుపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జనగణన స్వీయ నమోదు చాలా తక్కువగా ఉందని ప్రతి శాఖ అధికారులు, వారి సిబ్బంది, కుటుంబ సభ్యులు స్వీయ గణన చేయాలని ఆదేశించారు. జిల్లాలో గత నెల 26 నుండి జనగణన స్వీయ నమోదు ప్రారంభం అయిందని, మే 10 వరకు జరుగుతుందని తెలిపారు. పాత్రికేయులు, ప్రజలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాలల్లో పని చేస్తున్న సిబ్బంది అలాగే సింగరేణి, జెన్కో తదితర పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు తప్పని సరిగా నమోదు కావాలని తెలిపారు. ప్రతి శాఖ నుండి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. స్వీయ గణన నమోదుకు https://se.census.gov.in లో వివరాలు నమోదు చేసి వచ్చిన ఐడి నంబర్ ను జాగ్రత్తగా భద్ర పరచాలని, మే 10వ తేదితో ఆన్లైన్ ద్వారా నమోదు ముగిసిన తదుపరి మే 11 తరువాత ఇంటింటికి వచ్చే గణన అధికారికి సెల్ఫ్ ఎన్యూమ రేషన్ ఐడి చూపి అప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆన్లైన్ లో నమోదు చేయడం వల్ల జనగణన సులభం అవుతుందని ప్రజలు తప్పని సరిగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. అధికారులు వారి వారి శాఖ పరిధిలోకి వచ్చే ప్రతి ఒక్కరికి అవగహన కల్పించి నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , సిపిఓ జవహర్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మంగపేట :**ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియాలో భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన హక్కులు చట్టాలు జీవోలు అమలు చేయాలని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండం ఇచ్చిన గొప్ప వీరయ్య ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు ఎలాంటి హక్కులు రైట్స్ లేవు కనుక ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఏవైనా ఆదివాసులకు ఇవ్వాలని రాజపేట గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 281/1, లో28126 ఎకరంలో ప్రభుత్వ భూమి ఉన్నది ఇట్టి భూమి నిరుపేదలైన గిరిజనులకు ఇవ్వాలని కోరుతూ రాజపేట రెవెన్యూ గ్రామం లో గిరిజనేతర బోగస్ పట్టాలకు ఇసుక మేటల పర్మిషన్ రద్దు చేయాలని పద్మూర్ రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 107/1లో 08 గుంటల ప్రభుత్వ భూమిని గిరిజన చట్టాల ప్రకారం ఆదివాసి గిరిజనుల ఇవ్వాలని షెడ్యూల్ ఏరియాలో పట్టా భూముల పేరుతో ఇసుక మేటలకు భవిష్యత్తులో గిరిజన చట్టాలకు విరుద్ధంగా సర్వేలు చేయొద్దు మంగపేట తహసిల్ పరిధిలో 23 రెవెన్యూ గ్రామాలు ఉన్నవి గిరిజన ఆదివాసి రైతుల తాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు లేవు సర్వే చేసి రికార్డు ఎక్కించాలని భూముల సమస్యలు సరిహద్దులు పరిష్కారం చూపాలని గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలు 1/59,1/70, పెసా ఎల్టిఆర్ చట్టాలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరిన గిరిజన సంఘాలు ఈ కార్యక్రమంలో మన్యసీమ జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమల్ రావు పునెం రాములు, మన్యసీమ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు పాల్గొన్నారు.

## జానపద కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం వరంగల్ జిల్లా నూతన కమిటీని నర్సంపేటలోని వాసవి కళ్యాణ మండపంలో సోమవారం ఎన్నిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.

నూతన అధ్యక్షులుగా ఏకాంబ హనుమంత రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాధాసిప్రేమ్ కుమార్, సభ్యులుగా మల్లికంటి వెంకన్న, ధన్వాయి కొమురయ్య, గడ్డం సాంబయ్య, పాపయ్యపేట యాకయ్యలను ఎన్నిక చేయగా, మహిళా విభాగం అధ్యక్షులుగా మాటేటి రజిత, ప్రధానకార్యదర్శిగా ఉదయగిరి సుకన్య, సభ్యులుగా బానోత్ లలిత, తగేరపు సరిత, దాసరి సాంబలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కోశాధికారి మేకల నారాయణ, రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిమ్మల రాజు, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు డబ్బాల రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో అవగాహన సమావేశాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**ప్రజాపాలన...ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం రైతు వారోత్సవాల్లో భాగంగా నెక్కొండ మండలంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం పలు రైతు వేదికల్లో అవగాహన సమావేశాలు నిర్వహించారు. నెక్కొండ, రెడ్లవాడ, నాగారం, అలంకానిపేట, తోపనపల్లి, పెద్దకోరుపోలు, దీక్షకుంట క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు. నెక్కొండ రైతు వేదికలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, రైతులు ప్రతి ఏటా పత్తి, మొక్కజొన్న పంటలకే పరిమితం కాకుండా పంట మార్పిడి వైపు అడుగులు వేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్, కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచి ఆదాయాన్ని పెంచుకోవడానికి తెలిపారు.మండల పశువైద్య అధికారి డాక్టర్ మమత, పశుగ్రాస జొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మార్కెట్ కమిటీ సెక్రటరీ కృష్ణమీనన్ పంటలను మార్కెట్‌కు తేవడంలో శుభ్రత పాటించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, స్థానిక రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బల్దియా ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**బల్దియా ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలనిన బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. సోమవారం జిడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో గ్రీవెన్స్(ప్రజావాణి) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్‌తో పాటు, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్బంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 48, ఇంజనీరింగ్ 13, రెవెన్యూ 11, హెల్త్, శానిటేషన్ 08, నీటి సరఫరా 08, మొత్తం 88గా ఉన్నాయి. డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి,పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రంలోని ఐకెపి, ఉషోదయ, ఎఫ్‌పిసి, మండలంలోని గణేష్ కుంట తండా, ఊకల్, జయరాం తండా(ఎస్), తిర్మలలాయపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కిష్టారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని సూచించారు. ధాన్యానికి ఏ గ్రేడ్ రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, గ్రామ సర్పంచ్‌లు గారె సహేంద్ర భి క్షపతి, మునావత్ రఘు, బానోతు లాలిహరిసింగ్, బానోత్ రమేష్, పెండ్లి మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మచ్చ రమేష్, మండల యూ త్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్, ఎండి నయిమ్, సుదర్శన్ రెడ్డి, పిరని ప్రవీణ్, ఎండి ఉస్మాన్, పాల్వంచ కోటేశ్వర్, సిసిలు యాదగిరి, సుధాకర్, రవళి, వెంకన్న, సిఏలు యాకయ్య, రాము, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో యువతకు ప్రాధాన్యం

**ప్రజాపక్షం/మంగపేట :**మండలంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా బడిశా ఆదినారాయణ నియామకాంపై శుక్రవారం మీడియాతో ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఆశీస్సులు మార్గదర్శకత్వంతో మంగపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బడిశా ఆదినారాయణ నాకు ఇచ్చిన ఈ గొప్ప బాధ్యతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ అవకాశాన్ని కల్పించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ రాష్ట్ర యువ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుంజా సూర్యకి ములుగు జిల్లా యువ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్ కి ములుగు అసెంబ్లీ ప్రెసిడెంట్ మారం సుమన్ రెడ్డి కి మైల జయరాం రెడ్డి గుమ్మడి సోమయ్య కు ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు, అలాగే నాపై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీలో యువతకు మంచి అవకాశాన్ని ఇచ్చిన మంగపేట సీనియర్ మండల కమిటీ సభ్యులందరికీ నాతోటి యూత్ కాంగ్రెస్ మిత్రులకునా కృతజ్ఞతలు. నాకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ, యువతకు ఆదర్శంగా నిలిచి, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తాను అని మండల యూత్ అధ్యక్షుడు బడిశా ఆదినారాయణ అన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బోనుగు చంద్రమోహన్ రాణి దంపతుల నూతన గృహప్రవేశంకు హాజరై కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ నియోజకవర్గం యువ నాయకుడు కుంజా సూర్య ఈ సందర్బంగా అయనకు శాలువాతో సత్కరించారు. అదే విధంగా రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ సతీమణి ధనలక్ష్మి ఇటీవల కాలంలో స్వర్గస్థులు అవ్వగా సోమవారం ఆమె వర్ధంతి సందర్బంగా వారి నివాసం వద్ద కు వెళ్లి ఆమె చిత్ర పటానికి వారి కుటుంబ సభ్యులతో కలిసి పూల మాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా రాజుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద గతంలో కట్టిన నిర్మాణం పనులు పూర్తి కానందున పూర్తిగా పరిశీలన చేసి పాఠశాలకు కాంపౌండ్ నిర్మాణం లేనందున మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వల్లేపల్లి శివ ప్రసాద్, తోట రమేష్, అయ్యోరి యాణయ్య, ముటుకుంట్ల నరేందర్, కోడెం బాలకృష్ణ, జగన్ మోహన్ రెడ్డి, బడిశా ఆదినారాయణ, మండల మీడియా ఇన్‌చార్జి పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాలలో విజయఢంకా మోగించిన బిజెపి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**ప్రజా వ్యతిరేఖ నయావంచనా పాల్పడినా తృణుమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకలించిన బాజాపా కార్యకర్తలకు శుభాభివందనాలు. ఈ విజయాన్ని పరంపర కొనసాగిస్తూ రాబోయే రోజుల్లో రానున్న కర్ణాటకా రాష్ట్ర ఎన్నికల్లో తరువాత తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి తెలంగాణ ప్రజల హృదయాలను కూడా గెలుచుకుంటామనిఅన్నారు.ఏనుగు రవీంద ర్‌రెడ్డి మీడియాతో మాట్లా డినారు.

## నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన

**ప్రజాపక్ష/మహాదేవపూర్;**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని రైతు వేదికలో సోమవారం వ్యవయ శాఖ అధికారిణి శ్రీజ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి శ్రీజ మాటాడుతూ నేటి నుండి ఈ నెల 9 వరకు రైతు వారం క్రింద వివిధ రైతు అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ ,అనుబంద శాఖల ద్వారా నిర్వహిస్తామని అన్నారు.ఈ సందర్భంగా నేల ఆరోగ్య పరిరక్షణ,సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం,వినియోగదారులు కోరుకునే సన్న వరి రకాల సుగుపై అవగాహన,నానో యూరియా మొదలగు కార్యక్రమాలపై రైతులకు వివరించారు.అనంతరం నేల ఆరోగ్యాన్ని కాపడుతామని రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. వ్యవసాయ విస్తరణఅధికారి ధర్మేందర్,సర్పంచ్‌లు,రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 55 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యలను నేరుగా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేశారు. ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుదారునికి వెంటనే రశీదు అందజేయాలని, తద్వారా వారి సమస్యపై పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను కూడా పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

### అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి



**ప్రజాపక్షం/ములుగు:**ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్‌డిఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12, పెన్షన్లకు 10, ఇతర శాఖలకు సంబంధించినవి 10, డివిజనల్ స్థాయి భూ సమస్యలకు సంబంధించి 23 దరఖాస్తులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్‌మెంట్ చేయడం జరిగిందని తెలిపారు. డివిజన్ స్థాయిలో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తహసీల్దారులు ఆన్‌లైన్‌లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రసీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించిన వారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చని సూచించారు. ప్రజావాణి ద్వారా అందించిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకొని నిర్దిష్ట కాలపరిమితితో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## బ్యాంకుల భద్రతపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండలంలోని పసర గ్రామంలో బ్యాంకుల ఎటిఎంల భద్రతపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది జిల్లా ఎస్పిసుదీర్ రామ్నాథ్ కేకే ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్ సూచటనలతో సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు బ్యాంకులను సందర్శించి తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా బ్యాంకులలో ఉన్న సెక్యూరిటీ గార్డులు వాయ్మెన్‌ల విధి నిర్వహణను పరిశీలించారు ఏటీఎంల వద్ద భద్రత ఏర్పాట్లు సీసీ కెమోరాల పని తీరు అలారం సిస్టమ్‌లను సమీక్షించారు ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అన్న దానిపై ఆరా తీశారు బ్యాంకు ఏటీఎం సిబ్బందికి పోలీసులు పటు సూచనలు చేశారు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు ఇటీవల కరీంనగర్‌లో జరిగిన బంగారం దుకాణం దోపిడి ఘటనను ఉదాహరణగా తీసుకుని ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందుస్తూ జాగ్రత్తు తీసుకోవాలని హెచ్చరించారు మీ సమాచారం ఒక ప్రాణాన్ని కాపాడవచ్చు ఒక నేరాన్ని అడ్డుకోవచ్చు మీ సహకారం సురక్షిత సమాజానికి మా బలం అని పోలీసులు తెలిపారు ఈ తనిఖీలతో గ్రామంలో భద్రతా మరింత బలోపేతం అవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. జఫర్‌గడ్ వర్ధన్నపేట ప్రధాన రహదారిపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు బైఠాయించి భారీ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సదుపాయాలు కూడా లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయి రైతులను కష్టాల్లోకి నెట్టిందని తీవ్రంగా విమర్శించారు. డిమాండ్లు నెరవేర్చకపోతే జిల్లా వ్యాప్తంగా రహదారుల దిగ్భందం, కలెక్టర్ కార్యాలయాల ముట్టడులు, రాష్ట్రస్థాయి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిక్షపతి, కార్యదర్శి యాకయ్య, కుమారస్వామి, కుమార్, రఘుపతి, రాంరెడ్డి, ప్రభాకర్, బాలు, కపూర్, మైపాల్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పని చేయడం వల్ల మంచి ఫలితాలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయడం వల్ల విద్యార్థుల విజయం,మంచి ఫలితాలు సాధ్యమౌతాయని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,వారి తల్లిదండ్రులను జిల్లా గ్రదాలయ చైర్మెన్ కోట రాజబాబు శాలువాలతో సత్కరించి ఘనంగా సాన్మనించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పై ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలుగుతుందని ఉపాధ్యాయుల కృషికి విద్యార్థుల పట్టుదల వల్ల ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు.అనంతరం విశిసష్ట అతిధిగా పాల్గొన్న సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు పురస్కారం అందించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు మడ్క మధు, సరిత ,ఒలిపాష,లీలారాణి,ప్రసూన,అంజనేయులుపాల్గొన్నారు.

## పంటలలో అధిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

**ప్రజాపక్షం/ములుగు:**పంటల సాగులో రైతులు అధిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. ములుగు మండలం ఇంచర్ల రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, నానో ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంచర్ల గ్రామ సర్పంచ్ శివకుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ పద్మావతి, ఆత్మ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డిలు, జిల్లా వ్యవసాయాధికారి వి సురేష్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ మాట్లాడుతూ పంట మార్పిడి చేయాలని సూచిచంచారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ విశ్వతేజ మాట్లాడుతూ అధిక ఎరువుల వాడకం వలన నేల ఆరోగ్యం దెబ్బతిని చీడ పీడలు ఆశిస్తాయని పచ్చి రోట్ట ఎరువులు వాడాలని సూచించారు. వివిధ చీడపీడల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆర్ పరమేశ్వర్, దేశీ కోఆర్డినేటర్ స్వామి, ఆత్మ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండలంలోని రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్లీపర్ డాగ్‌తో వ్యాపార సముదాయాలపై పోలీసుల ముమ్మర తనిఖీలు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండలం లోని పసర గ్రామంలో పోలీసులు సోమవారం ఉదయం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్ సూచనలో పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా కిరాణ షాపులు మెడికల్ షాపులు హోటళ్లతో పాటు ఇలర వ్యాపార సముదాయలను ప్రత్యేక శిక్షణ పొందిన స్లీపర్ డాగ్ సహాయంతో సోదాలు చేశారు నిషేదిత గుట్కాలు సిగరెట్లు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల విక్రయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వ్యాపారులకు సూచించారు గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలం మీ అప్రమత్తతే సమాజ భద్రతకు బలం అని పోలీసులు పేర్కొన్నా ఈ తనిఖీలతో గ్రామంలో భద్రతా చర్యలు మరింత బలోపేతం అవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా నేతకాని సేవా ఫౌండేషన్

**ప్రజాపక్షం/కాటారం:**మృతురాలి కుటుంబానిక అండగా నేతకాని సేవా ఫౌండేషన్ నాయకులు సోమవారం నిలిచారు. మండల కేంద్రంలోని గంగూడెంకు చెందిన గాలి లక్ష్మి ఇటీవల గుండేపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని రామర్శించి రైస్ బ్యాగ్‌తో పాటే నిత్యావసర సరుకులు అందజేసారు.మరోవైపు రేగులగూడెం పంచియితీ పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన పాలరపు సుమన శ్రీ మృతి చెందగా దశదిన కర్మలో పాల్గొని వారి కుటుంబాని పరామర్శించి రైస్‌బ్యాగ్,నిత్యావసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ రేతకాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు సహాయ సహాకారాలుఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుమ్మరి అశోక్,కో ఫౌండర్ గంట దేవదాస్,నాయకులు బీరెల్లి మహేష్,దుర్గం సాగర్,కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజపక్షం/మంగపేట:**మంగపేట మండలం కమలాపురం గ్రామంలో ఇటీవలే విద్యుత్ షాక్ ప్రమాదానికి గురై మరణించిన ల్యాగాల భూపాల్ రెడ్డి దశదినకర్మకు సోమవారం ములుగు జిల్లా రెడ్డి సంఘం అధ్యర్యంలో జిల్లా నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మీ కుటుంబానికి మేము అండగా ఉంటాం అని ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు మాసిరెడ్డి, వెంకట్ రెడ్డి, తూడి భగవాన్ రెడ్డి, ఐ రెడ్డి, సురేష్ రెడ్డి, పున్నం అనిల్ రెడ్డి, ఇనుముల జనార్ధన్ రెడ్డి, ల్యాగాల రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

### పుష్పాలంకరణ వేడుకకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలం పాలాయిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్ట వెంకటేష్ స్వరూప కుమార్తె అఖిల పుష్పాలంకరణ వేడుకకు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై చిన్నారిని అశ్విర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటి కృష్ణ చిట్టిమల్ల సమ్మయ్య యలవర్తి శ్రీనివాసరావు, పూజారి శ్రీనివాస్, దంతనపల్లి నరేందర్, మూగాల రమేష్, బియ్యం, శ్రీను, గంధం నరసింహారావు, జక్కా నరసింహారావు, వీరయ్య, పత్ర సంతోష్, బియ్యం నరసింహామూర్తి పాల్గొన్నారు.

## డిసిపి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో ఉన్న శ్రీమహేశ్వర దేవాలయంలో వైశాఖ బహుళ తదియ సోమవారం సందర్భంగా విశేష అభిషేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు సాంబమూర్తి శర్మ డీసీపీకి ఆశీర్వచనం అందించి స్వామి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు నర్సింగరావు, ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

### తొర్రూరు మార్కెట్ యార్డును సందర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/తొర్రూరు :** రైతులకు కనీస వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును మాజీ మంత్రి దయాకర్ రావు సోమవారం సందర్శించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌లో ధాన్యం విక్రయానికి వచ్చిన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి వివరించారు. రైతులు మాట్లాడుతూ గన్నీ బ్యాగులు, రవాణా కోసం లారీలు సరిపడా అందుబాటులో లేకపోవడంతో ధాన్యం నిల్వలు మార్కెట్‌లో పేరుకుపోతున్నాయని తెలిపారు. కాంటాలు సకాలంలో చేయకపోవడం వల్ల తాము తీవ్ర నష్టాలను చవి చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా మార్కెట్‌లో వివిధ పనుల కోసం కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తోందన్నారు. రైతులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు చేయడం లేదన్నారు. రైతులకు అవసరమైన గన్నీ బ్యాగులు, లారీలు వెంటనే అందుబాటులోకి తీసుకరావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 6న వరంగల్‌లో నిర్వహించనున్న రైతు సభకు రైతులు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్‌పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, నాయకులు నలమాస ప్రమోద్, బిందు శ్రీనివాస్, హనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, ధరావత్ జైసింగ్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రైతు వారోత్సవాలు




**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**ప్రజాపాలన ప్రణాళిక లో భాగంగా, మండలంలో జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు, మే 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు, రైతు వారోత్సవాలు తు వేదికలలో నిర్వహించబడతాయని, మండల వ్యవసాయ అధికారి మమత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, తహశీల్దార్ అండాలు, పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం వ్యవసాయ రంగం సమాగ్రాభివృద్ధి, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రభుత్వ సంక్షేమ పథకాలు శాస్త్రీయ సాగులపై అవగాహన ల్పించడం ప్రభుత్వం ఒక లక్ష్యంగా తీసుకుందని, ఆమె తెలిపారు, రైతులు అవకాశాన్ని సద్వినిచేసుకోవాలని వారు కోరారు. రైతు వేదికలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డు ఆమె పంపిణీ చేశారు. అనంతరం, వ్యవసాయ అధికారి మమత, మొదటిరోజు భూసార పరిరక్షణ నేల ఆరోగ్య నిర్వహణ భూసార పరీక్షల ప్రాముఖ్యత నీల నమూనాల సేకరణ సేంద్రియ, సంతుల్య ఎరువుల వినియోగంపై ఖరీఫ్ సీజన్లో అనుకూలమైన విత్తన ఎంపిక నిర్వాణ పంటలపై ప్రణాళికలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎడ్ల లావణ్య రాజు, కూకట్ల రాజు, చీటకోరు సంపత్, ఏఈఓలు, స్పందన, సౌజన్య, శ్రీనివాస్, రైతులు, వీర సాయి మల్లేష్, బూర్రె రెడ్డి శ్రీలత రెడ్డి, అత్తా ఇతరులు పాల్గొన్నారు.

# రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు: మాజీ మంత్రి పొన్నాల



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రైతు ఏడ్చిన రాజ్యం బాగుందని, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపి ప్రభుత్వాలకు భవిష్యత్తులో తగిన గుణపాఠం తప్పదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ఇదే విధంగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే రానున్న రోజులలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ నెల 6న బుధవారం వరంగల్‌లో జరిగే రైతు బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వై కుమార్ గౌడ్, మండల నాయకులు విజయ్, జిల్లా నాయకులు కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ యాకయ్య, నాయకులు సుజన్ కుమార్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన ఎం యాకమ్మ తనకు గ్రామం లో ఉన్న వ్యవసాయ పట్టా భూమి నుండి గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణంలో కొద్ది భాగం పోయిందని, అందుకుగాను నష్టపరిహారం ఇప్పించగలరని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని సిద్ధార్థ మెస్ యజమాని నాగేంద్రబాబు తాము ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో బోజనాలను, ముఖ్యమంత్రి వర్యుల పర్యటనకు భోజనాలు సప్లై చేసిన ఖర్చులు ఇప్పించాలని కోరారు. కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన కందయ్య తనకు ముగ్గురు కుమారులని తనకున్న భూమిని ముగ్గురు కుమారులకు పట్టా చేసి ఇచ్చానని, ఇప్పుడు తన యోగక్షేమాలు కుమారులు పట్టించుకోవడంలేదని తన ఆరోగ్యం సహకరించడం లేదని తనకు న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 110 దరఖాస్తులు వచ్చాయి ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘనపూర్ పర్యటన

**ప్రజాపక్షం/జనగామ :** ఈ నెల 7వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్టేషన్‌ఘనపూర్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో కలెక్టర్, జేసి బెన్షాలోమ్‌లతో కలిసి కడియం శ్రీహరి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పర్యటనపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ నియోజకవర్గంలోని వేలేరులోని పీచర గ్రామ పంచాయితిలో నిర్మించిన 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని, చిల్పూర్‌లో ఉప కేంద్రం, రఘునాథపల్లి మండలంలోని కుర్చపల్లి గ్రామంలో 33/11 కేఈవీ ఉప కేంద్రాలను ప్రారంభించనున్నారన్నారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాకల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకన్న, అధికారులు అంబికా సోని, రంగారావు, రవీందర్, మాధవి లత, విక్రమ్, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని ధర్మాపురం సీత్య తండ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ భూక్య విజయ రవి దంపతుల కూతురు రజిత నాగేందర్ వివాహం జరుగగా సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట గాంధీ నాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుందర్ రాంరెడ్డి, మల్లేశం, సుందర్, రవి, యాకయ్య, నర్సింహులు, రాజు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈరవెన్నులో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని ఈరవెన్ను గ్రామంలో ఫ్రీ విల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం సోమవారం ఎస్ఐ పవన్ కుమార్ గ్రామ సర్పంచ్ గాదరి కుమారస్వామిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అడ్వైజర్ బాబు, ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, మల్లేష్, రాజు, మహేందర్ బాబు, జాని, పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీలో పలువురికి చోటు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** జిల్లా కాంగ్రెస్ కమిటీలో మండలంలోని పలువురికి చోటు లభించింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులుగా మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య పాలకుర్తికి చెందిన పెనుగొండ రమేష్, సురేష్ అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ మదార్, కార్యవర్గ సభ్యులుగా రంగయ్య, దామోదర్ రెడ్డిలకు చోటు కల్పించింది. అనంతరం వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డిలకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధన్వంతికి, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధురాలు మృతి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్లలో వృద్ధురాలు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన కలకలం రేపింది. కొడకండ్లకు చెందిన అనంతోజు గోవిందమ్మ (70) బహిర్భూమికి వెళ్లి తిరిగి రాకపోగా గ్రామ శివారులోని మాలకుంట వద్దకు బహిర్భూమికి వెళ్లిన స్థానికులు గమనించి మృతురాలి బంధువులకు సమాచారం అందించారు. వారు వెళ్లి చూడగా నీటిలో పడి మృతిచెందడం జరిగింది. మృతురాలి కుమార్తె జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గన్నారంలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని గన్నారం గ్రామంలోని ఎస్‌సి కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం గ్రామ వార్డు మెంబర్ ల్యాదల్ల ప్రేమలత లక్ష్మి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనగాం యాకయ్య, అబ్బరబోయిన సారంగం, జనగాం చిన్న యాకయ్య, మేడ క్రాంతి, యాదల్ల అనిల్, బరిగల యాకయ్య, జనగాం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కుంట నాదే కుంటకట్ట నాదే

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని శాలగ్రామశివారులోని మొగుల్లకుంటను గత పన్నెండు సంవత్సరాల క్రితం 1493 సర్వే నెంబరులో 13.17 గుంటల భూమిని రాజేశ్వర్ వు,ప్రభాకర్‌రావు వద్ద కొనుగోలు చేసి పట్టాచేసుకోగా కెనాల్ కాలువ కింద కొంత భూమి పోగా ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం కట్టించడం జరిగింది నాటినుండి నేటి వరకు ఆవ్వవసాయ భూమిలో బోర్లు వేసుకొని వ్యవసాయసాగు చేసుకుంటూ జీవనాన్ని గడుపుతున్నామని కొండ లక్ష్మ య్య,మేదె రమేష్ విలేకరుల సమావేశంలో తెలిపారు .సంధర్భంగా వారు మాట్లాడుతూ మాది భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామవాస్తవ్యులము పన్నెండు సంవత్సరాల క్రితం మొగుల్లకుంటను కొనుగోలు చేయగా ఈ కుంటా నాదే ఈకట్టా నాదేనని తెలుపగా ఈ భూమి ప్రభుత్వ భూమిఅని శాలపల్లి గ్రామసర్పంచ్ కూరపాటి అశోక్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని మాకుసంబందించిన పట్టాపాసు బుక్కులను పరిశీలన చేసి తగున్యాయం చేయగలరని బాదితులు ఎంఆర్ఒ,ఎస్సైలను కలిసి విన్నవింకోవడం జరిగిందని తెలిపారు.

## రైతులంతా భూసార పరీక్షలు చేయించుకోవాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని తొర్రూరు మండల వ్యవసాయ అధికారి డి.రామనర్సయ్య అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమాలను తొర్రూరు పట్టణ కేంద్రంతో పాటు గ్రామాల్లోని రైతు వేదికల వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌లతో కలిసి రామనర్సయ్య మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయం సాగు అనుసరించాలన్నారు. అధిక మొత్తంలో నత్రజని, భాస్వరం, పొటాష్ వేయడం వల్ల నేల నిస్సారవంతంగా తయారవుతుందన్నారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుంటే వాటి ఆధారంగా ఎరువుల వాడకాన్ని అనుసరించాలన్నారు. అదే విధంగా సమతుల్య ఎరువుల వాడకం చేపట్టాలన్నారు. పచ్చిరొట్టె ఎరువులు, ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వంటి పంటలపై పిచికారి చేసే ఎరువులను వాడటం వల్ల నేల కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.భరత్‌చంద్ర, ఎన్.వినయ్‌వర్మ, జి.ఆమని, ఎ.దీపిక, ఎం.జమున, వి.మానస, క్లస్టర్ పరిధిలోని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శు లు, జీపీఓలు, రైతులు పాల్గొన్నారు.

## నెక్కొండలో బిజెపి విజయోత్సవ సంబరాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ, ఆ పార్టీ మద్దతుదారులు సాధించిన విజయాల సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో సాధించిన విజయం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు పింగిలి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పార్టీకి లభిస్తున్న ప్రజాభిమానం ఈ విజయాలతో మరింత బలపడిందన్నారు. ప్రజల విశ్వాసమే బిజెపికి విజయాన్ని అందించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ధర్నా



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :**మే 4 . ఆదివారం ఆకాల వర్షంతో తడిసిన వరి , మక్కజోన్న ధాన్యం పంటను వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ ఎస్ పార్టీనాయకులు, రైతులు మార్కెట్ యార్డులో ధర్నా నిర్వహిం ;:కమిటి చైర్మెన్ తిరుపతిరెడ్డి నిరసన చేస్తున్న వారితో మాట్లడి ధర్నాను విరమింపజేశారు. ఈ సందర్బంగా ఆర్‌డివో, చైర్మెన్ తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ మార్కెట్ పరిదిలో ఉన్న రైతుల వారి గ్రామాల్లో ఉన్న సెంటర్లులో కాకుండ ఆందరు రైతులు మార్కెట్ కు తీసుకురావడం వల్ల ఇక్కడ స్థలం లేక తెచ్చిన ధాన్యం అరబోయడం వల్ల కొంత ఆలస్యం ఆవుతుందని రైతుల మీ సమీసంలోని సెంటర్లులో పంటను ఆమ్ముకోవాలని వారు సూచించారు. తడిసి పంటను మ్యాచర్ రాగానే కొనుగోలు చేస్తామని హమీ ఇచ్చారు. దానితో నాయకులు రైతులు ధర్నాను విరమించారు. ఈ సందర్బంగా బిఆర్ ఎస్ ఆధికారప్రతినిధులు మల్లికార్జున్‌రెడ్డి, సుద్దాల చెంద్రయ్యలు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం ఆని చెప్పుకునే కాంగ్రేస్ నేడు రైతులు పండించిన పంటను సకాలంలో కొనే పరిస్థితిలో లేదని ఆరోపించారు. ప్రతి ఏటా రైతులకు సంటను కొనుగోలు చేయక పోవడంతో ఆనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన తడిసిన వరి, మక్కల ధాన్యం పంటను వెంట వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బొజు రవిందర్, మేకల వికాస్, డి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం స్థలంలో మొక్కల నాటే కార్యక్రమం



**ప్రజాపక్షం/కాజీపేట :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ, జిల్లా సంక్షేమ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించనున్న వృద్ధాశ్రమం కోసం కాజీపేట్ మండలం, సోమిడి గ్రామంలో 20 గుంటల భూమిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ కేటాయించారు.ఆ స్థలంలో సోమవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల నాటకం కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, ఈ స్థలంలో త్వరలోనే భవన నిర్మాణం చేపట్టి వృద్ధాశ్రమాన్ని ప్రారంభించేందుకు కృషి చేస్తామని తెలిపారు.రెడ్ క్రాస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో త్వరలోనే వృద్ధాశ్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ వృద్ధాశ్రమం కోసం భూమి కేటాయించిన జిల్లా కలెక్టర్ కు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.క్షురాలు ఓరుగంటి లైలా, టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంఆర్ఓ రాజు, కాజీపేట్ పోలీసు సిబ్బంది, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి బాల మంగళం ఉచిత వేసవి శిక్షణ శిబిరం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బాల బాలికల్లో భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో హనుమకొండ కాకాజీ కాలనీలోని వివేకానంద యోగా కేంద్రంలో"మంగళవారం నుండి పది రోజులపాటు బాలమంగళం" ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాధవస్మారక సమితి వరంగల్ శాఖ అధ్యక్షులు డాక్టర్ కోదాటి సుధాకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఈ శిక్షణ శిబిరానికి హాజరు కావచ్చు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ప్రతిరోజు ఈ శిబిరం ఉంటుందన్నారు.ఈ శిబిరంలో యోగా, ఆసనాలు సూర్య నమస్కారాలు, భారతీయ సాంప్రదాయ ఆటలు, భారతీయ సంస్కృతి పై అవగాహన, సంస్కృతం, శ్లోకాలు, సుభాషితాలు, నైతిక విలువలను బోధించే కథలు బోధిస్తారని తెలిపారు.బాల, బాలికలు వేసవి సెలవులను కేవలం వినోదానికే పరిమితం చేయకుండా ఇలాంటి శిబిరాల్లో పాల్గొని క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. భారతీయ సంస్కృతీ,సంప్రదాయాలను, విలువలను నేర్చుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశమని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పంటలకు తీవ్ర నష్టం: రైతులకు తక్షణ పరిహారం చెల్లించాలని డిమాండ్

**ప్రజాపక్షం/గూడూరు:**తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల వర్షాలు ఈదురుగాలులు వడగళ్ల వానలు భారీ నష్టాన్ని మిగిల్చాయని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోకసీ పార్టీ డివిజన్ నాయకలు జోగా రణధీర్ తెలిపారు.గత కొన్ని రోజులగా తీవ్ర ఎండలు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ వర్షాలు కొంత ఉపశమనం కలిగించినప్పటీకీ అనూహ్యంగా వచ్చిన ఈదురుగాలులు వడగళ్ల వానల వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మహబూబాబాద్ జిల్లాలో అనేక మండలాల్లో ఐకేపి కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం పూర్తిగా తడిసి నష్టపోయిందని రైతులు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా ఈఘటన మరింత భారంగా మారిందన్నారు. గిట్టుబాటు ధరలు లేకపోవడంతో మార్కెట్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ ప్రకృతి విపత్తు మరో పెద్ద దెబ్బగా మారిందని పేర్కోన్నారు.ఉమ్మడి వరంగల్ సూర్యపేట భద్రాద్రి కొత్తగూడెం సిద్దిపేట జిల్లాల్లో కూడా ఈదురుగాలులు కూడిన వడగళ్ల వానలు తీవ్ర ప్రభావం చూపాయని తెలిపారు. ఒక్కసారిగా మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా చేతికొచ్చిన పంటలు నేలమట్టమై రైతులు తీవ్ర నిరాశలోకి వెళ్లారని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లి గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటనను ప్రస్తావిస్తూ ఐకేపి కేంద్రాంలో పిడుగుపాటుకు ఒక రైతు మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని పేర్కోన్నారు. ఈఘటనలో స్పందించి మృతుడి కుటుంబానికి కనీసం రూ 1 కోటి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.వెఐకేపి కేంద్రాల్లో సరైన నిల్వసదుపాయాలు కల్పించాలి భవిష్యత్తులో ఇలాంటి నష్టాలు జరగకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను అన్ని విధాలుగా అదుకోవాలని లేదంటే సీపిఐ (ఎం.ఎల్ ) న్యూడెమోక్రసి పార్టీ అధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి సర్పంచ్ కుటుంబం రూ. 50,116 అందజేత

**ప్రజాపక్షం/ కమలాపూర్:**వంగపల్లి గ్రామ సర్పంచ్ నకీర్త రాజు సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం వంగపల్లి గౌడ సంఘానికి రూ. 50,116 విరాళంగా అందించారు. విరాళాన్ని స్వీకరించిన గౌడ సంఘం అధ్యక్షులు, కుల పెద్దలు సర్పంచ్ నకీర్త రాజు కుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. సర్పంచ్ కుటుంబానికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ... గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి చల్లని చూపు మనందరిపై ఉండాలని, గ్రామంలో సుఖసంతోషాలతో, పాడిపంటలు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నారు. కుల సంఘం బలోపేతానికి, ఆలయ అభివృద్ధికి మా వంతుగా ఈ చిన్న సాయం చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఆలయానికి, గౌడ సంఘానికి అండగా ఉంటానని అన్నారు.

## రైతు సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** కేసముద్రం తాళ్ళపూసపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి వచ్చిన గాలిదుమారానికి, పిడుగుపాటుకు చనిపోయిన రైతు బత్యం సమ్మయ్య పూడు ఎడ్లను మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సోమవారం సందర్శించి రైతును పరామర్శించారు. సమ్మయ్యకు రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పంటల నష్టాన్ని ప్రభుత్వం దృష్టికితీసుకుపోయి నష్టాన్ని వివరించి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. శంకర్‌నాయక్ వెంట జిల్లా నాయకులు రావుల రవిచంద్రరెడ్డి, సర్పంచ్ ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ సుధాకర్, జి.వెంకన్న,గాండ్ల యాదగిరి,కాలేరు దశరథం తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో రైతు వారోత్సవం

**ప్రజాపక్షం/గూడూరు:**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో రైతు వారోత్సవం కార్యక్రమంలో సోమవారం గూడూరు రైతు వేదికలో గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలో జరిగింది.ఈసందర్బంగా రైతులకు ఆధునిక శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై విస్తృతంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా నేల ఆరోగ్య పరిరక్షణ సమతుల ఎరువుల వినియోగం సహజ వ్యవసాయం నాణ్యమైన విత్తనాల వినియోగం పంట రుణాల సద్వియోగం వ్యవసాయ యాంత్రీకరణ వంటి ముఖ్య అంశాలపై వ్యవసాయశాఖ అధికారులు రైతులకు వివరించారు. పంటల దిగుబడులు పెంచేందుకు అనుపరించాల్సిన శాస్త్రీయ విధానాలను సులభంగా అర్థమయ్యేలా సూచనలు అందించారు.ఈకార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై అధికారుల సూచనలు సలహాలను తెలుసుకున్నారు. ఈఅవగాహనతో రైతులు మెరుగైన దిగుబడులు సాధిస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నెక్కోండ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి సర్పంచ్ లు గూడూరు సునీత కోమ్మాలు నాయక్ బొల్లేపల్లి మహేష్ మచ్చర్ల కొట్టెం వసంత వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గోన్నారు.

## నెక్కొండలో టివికే విజయోత్సవ సంబరాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**తమిళనాడులో విజయ్ నాయకత్వంలో తమిళగ వెట్రి కళగం(టివికే) పార్టీ అత్యధిక ఎంఎల్‌ఏ స్థానాలు గెలుచుకొని విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్(టిఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య మాట్లాడుతూ విజయ్ గెలుపు దళిత బహుజనుల గెలుపుగా అభివర్ణించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పెరియర్ రామస్వామి, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో చైతన్యం పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కందిక చెన్నకేశవులు, ఈదునూరి మహేష్, వడ్డూరి కుమారస్వామి, ఈదునూరి శివాజీ, ఈదునూరి దిలీప్, కందిక వీరస్వామి, ఈదునూరి కృష్ణ, ఒదిక రాజు, శ్రీనివాస్, ఈదునూరి బిక్షపతి, రామచందర్, ఈదునూరి రాజు, వల్లందాస్ నగేష్, దంతాల వెంకన్న, ఈదునూరి హరీష్, కనకం కృష్ణ, బస్కే శ్రీను, ఈదునూరి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సరైన మోతాదులో ఎరువులు వాడాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** రైతులు పంటపొలాలకు సరైన మోతాదులో పంట పొలాలు వాడాలని ఏఓ లావణ్య అన్నారు. సోమవారం మండలంలోని శివ్వంపేట, అల్లీపూర్, దొంతి, గోమారం గ్రామాల రైతు వేధికల్లో రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి నమునా ఎలా తీయాలి, పార్మర్ రిజిస్ట్రేషన్, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మౌనిక, వందన, వినీత, భవాని, రవి , రైతులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎస్సీ కార్పోరేషన్ దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూ..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** 2025–26 ఆర్థిక సంవత్సరానికి గతంలో వెలువడిన ఎస్సీ కార్పోరేషన్‌కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో ప్రవీణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు దారులు సంబంధిత పత్రాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## రైతు వారోత్సవంలో ఎరువుల వాడకంపై అవగాహన

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ రైతు వేదికలో రైతు వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని,సేంద్రియ వ్యవసాయం,నేల పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవాలని,చర్చ గోష్టి వలన వ్యవసాయం సులభతరం అవుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమ్ముల వెంకటయ్య,ఎఇఒ మీరా,నాయకులు సంపత్ యాదవ్,రైతులు పాల్గోన్నారు.

## నేడు రేగోడ్ లో హిందూ సమ్మేళనం హాజరు కానున్న ఆదిత్య పరశ్రీస్వామీజీ లు



**ప్రజాపక్షం/రేగోడు:**రేగోడు హిందూ సమ్మేళనాన్ని ఆదిత్య పరశ్రీస్వామీజీ అంబికా శివయోగి స్వామీజీ రేగోడ్ మండల కేంద్రంలోని బ్రహ్మంగారి మఠం ఆవరణలో మంగళవారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు హిందూ సంఘూల నాయకులు తెలిపారు ఈ కార్యక్రమానికి డాక్టర్ ఆదిత్య పరశ్రీస్వామీజీ దుద్యాల సర్వేశ్వర అంబిక శివయోగి స్వామీజీ వీర ధర్మజ స్వామీజీ అనసూయ రెడ్డి గంగ కాశీనాథ్ ముఖ్య అతిధులు హాజరవుతు నారని తెలిపారు విజయవంతం చేయాలని కోరారు

## రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలి

### వ్యవసాయ అధికారి రాజేష్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం అల్లాదుర్గం, చేవెళ్ల, ముస్లాపూర్, గడి పెద్దాపూర్ రైతు వేదికలో రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు వేదిక లో ఏర్పాటు చేసిన రైతు వారోత్సవాల్లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి, వ్యవసాయ అధికారి రాజేష్, వారు మాట్లాడుతూ, రైతులుకు నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల సేంద్రియ ఎరువుల, వినియోగం, నాణ్యమైన విత్తనాలు,వంటి అంశాలపై రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కల్పించారు. రైతులు పంట మార్పిడి చేసుకోవాలని ఆయిల్ ఫామ్ పప్పు దినుసులు జొన్నలు మొక్కజొన్నలు అంతారా పంటలను రైతులు సాగు చేసుకోని అధిక దిగుబడులు పొందే విధంగా రైతులు పంటలు వేసుకోవాలని తెలిపారు. అల్లాదుర్గం మండలానికి సామి కృత భవనం ఊర్లకు వెళ్లే రోడ్డు నాలుగు లైన్ల రోడ్డు ఎస్ టి ఓ కార్యాలయము, ఫైర్ స్టేషన్ పలు కార్యాలయాలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు రైతు వేదిక ద్వారా మండల ప్రజలకు శేషారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లయ్య, ఎస్ఐ శంకర్, ఏఈఓ నవీన్, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, అనిత, ప్రియాం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నరసింహా రెడ్డి డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, సర్పంచులు మద్దూరి సౌమ్య, వీరన్న, గోపాల్ రెడ్డి, మన్య నాయక్, శంకర్ నాయక్, బుమ రెడ్డి, ఉప సర్పంచ్ కలయి పండు, శ్రీకాంత్ ,కిసాన్ సెల్ అధ్యక్షుడు బేతయ్య సాయిబాబా, మహేష్, జైపాల్, కొంక శ్రీశైలం, ప్రభు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

### యంజాల కీర్తన విటల్ రెడ్డి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామంలో పిఎసిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యంజాల కీర్తన విటల్ రెడ్డి,వైస్ చైర్మన్ మామిండ్ల కృష్ణ లు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగరాజు, అనుష భాస్కర్ యాదవ్, కళ్యాణ్ దాస్, కృష్ణ, వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యనారాయణ, వెంకటేశం గుప్తా, మహిపాల్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, దొడ్ల వెంకటేశం, లక్ష్మణ్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, తహసిల్దార్ ఆంజనేయులు, వ్యవసాయ మండల అధికారి ఏవో స్రవంతి, నాయకులు పంజా బిక్షపతి ముదిరాజ్, జావిద్ పాషా, వీరబోయిన రమేష్ ముదిరాజ్, కొత్తకాపు శ్రీనివాస్ ముదిరాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడుపుతున్నాడని పోలీసులకు ఫిర్యాదు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మద్యం సేవించి ఆర్టీసీ బస్సు డ్రైవర్ బస్సు నడుపుతున్నాడని బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు ఆందోళన చేయడంతో పాటు, ఇట్టి విషయమై నర్సాపూర్ పోలీసులకు మాచారం ఇవ్వడంతో పోలీసులు మోహన్, ఆంజనేయులు, వచ్చి నర్సాపూర్ బస్టాండ్ లో బస్సును నిలిపివేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ డిపోకు చెందిన బస్ మేడ్చల్ నుంచి ప్రయాణికులను తీసుకొని నర్సాపూర్ కు వచ్చింది అయితే బస్సు నడుపుతున్న డ్రైవర్ తిరుమలేష్ మద్యం సేవించి బస్సు నడుపుతూన్నాడని బస్సు లో ఉన్న ప్రయాణికులు ఆయన తిరులు పసిగట్టి వెంటనే నర్సాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. అయితే పోలీసులు నర్సాపూర్ బస్టాండ్ లో బస్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని పరీక్ష చేయగా డ్రైవర్ మద్యం సేవించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే పోలీసులు ఇట్టి విషయమై నర్సాపూర్ ఆర్టీసీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి బస్సును తిరిగి మేడ్చల్ వెళ్లకుండా నర్సాపూర్ బస్టాండులోనే నిలిపివేశారు. ఈ బస్సులో సుమారు 70 మంది వరకు ప్రయాణికులు ఉన్నందున వారు సురక్షితంగా నర్సాపూర్ చేరుకోవడం పట్ల ప్రయాణికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఎరువులు తగ్గించి.. సేంద్రియ వ్యవసాయం వైపు మల్లాలి



**ప్రజాపక్షం/వెల్దుర్తి:**మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వ్యవసాయ శాఖకు సంబంధించిన రోజుగా పరిగణిస్తూ ఈ రోజున రైతు వేదిక స్థాయిలో వెల్దుర్తి మండలం లో బండపోసంపల్లి, మంగల్పర్తి ,హస్తాలపురం, కుక్కునూరు రైతులకు వెల్దుర్తి రైతు వేదికలలో రైతులకు నేలల ఆరోగ్యము, భూసార పరీక్షల ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. వ్యవసాయ అధికారి ఝాన్సీ మాట్లాడుతూ రైతులకి భూసార పరీక్షలు ఎలా చేసుకోవాలి. నెలల ఆరోగ్యం వాటి ప్రాముఖ్యత భూసార పరీక్షల్లో తెలిపిన వివరాల ఆధారంగా తగిన మోతాదులో ఎరువుల యాజమాన్యం మరియు సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి పద్ధతులను ఎలా పాటించాలో తెలియజేస్తూ సేంద్రియ పద్ధతిలో జీవన ఎరువులను ఉపయోగించి విత్తన శుద్ధి ప్రక్రియను పద్ధతినీ ప్రత్యక్ష ప్రదర్శన చేసి చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను పంపిణీ చేయడం మరియు రైతుల అనుభవాలను తోటి రైతులతో పంచుకునేలాగా కార్యక్రమాన్ని నిర్వహించారు రైతులకు ప్రభుత్వం గుర్తించిన ఎనిమిది రకాల సన్న వరి రకాలను సాగు చేయవలసిందిగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం సర్పంచ్ చైతన్య చర్లపల్లి సర్పంచ్ దుర్గా ఎల్కపల్లి సర్పంచ్ పావని మంగల్ పర్తి సర్పంచ్ సంధ్య , రామయపల్లి సర్పంచ్ పావని వ్యవసాయ విస్తరణ అధికారులు మజీద్ అలీ, ఉత్తమ్ కుమార్, సాయికుమార్, చంద్రవేణి, సింధు మండల, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్ ఎఫ్‌బిఓ డైరెక్టర్లు మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం రహదారులపై వేయకూడదు

### ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** రహదారుల పై ధాన్యం ఆరబోసిప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన ఎల్లపూర్, మిన్ పూర్, యూసుఫ్ పేట, కొత్తపల్లి గ్రామాల శివార్లలో మెదక్ బొడ్మట్ పల్లి రహదారి పై ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ధాన్యం కుప్పల పక్కన రాళ్లు, కర్రలు పెడుతున్నారని రాత్రివేళ అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారంఉందన్నారు. ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు. ప్రజల ప్రయోజనార్థం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులు సహకరించాలని సూచించారు. ఆయన వెంట హెడకానిస్టేబుల్ అంజయ్య, కానిస్టేబుల్ లు ప్రవీణ్, వసంత్, మధు లు తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/పాపన్నపేట:**మండల కేంద్రం పాపన్నపేటలో అచ్చుకట్ల రమేష్ ఇందిరమ్మ ఇంటిని సోమవారం స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని పేర్కొన్నారు. అర్హత ఉండి ఇల్లు రానివారు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్దాం, ఎంపీడీవో విష్ణువర్ధన్, తహసిల్దార్ సతీష్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయోత్సవ సంబరాలు

**ప్రజాపక్షం/రామాయంపేట:** పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ పార్టీ అభ్యర్థులు విజయదుందుబి మోగించడంతో రామాయంపేట పట్టణంలో ఆపార్టీ నాయకులు బారీ ర్యాలీ నిర్వహించి విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బ్యాండ్ మేళాలతో సంబురాలు చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా రాగి రాములు మాట్లాడుతూ సోమవారం వెలువడిన ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ అధికారం చేపట్టిందని దీంతో ప్రజలు బీజేపీపై ఎంత విశ్వాసంతో ఉన్నారో స్పష్టమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్‌గౌడ్, అక్కన్నపేట సర్పంచు బక్కయ్యగారి యాదగిరి, నాయకులు పబ్బ సత్యనారాయణ, నవాత్‌రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సాగులో రసాయన ఎరువులను తగ్గించాలి

**ప్రజాపక్షం/బెజ్జంకి:**రైతులు వ్యవసాయ సాగులో రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి సంతోష్ సూచించారు.సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో ఏఈవోల ఆధ్వర్యంలో రైతు వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.సంధర్భంగా వారు మాట్లాడుతూ రసాయన ఎరువులను తగ్గించి పెసర,జిలుగ లాంటి పచ్చి రొట్టనలు వేసుకోవడం వలన భూసారం పెరుగుతుందని అన్నారు.సన్న రకాలు అయిన బీపీటీ 5204,జైశ్రీరామ్ కూనారం 1638,ఆర్ఎన్ఆర్ తెలంగాణ సోనా,హెచ్ఎంటీ సోనా పంటలు సాగు పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/బెజ్జంకి:**విద్యుత్ మరమ్మతులు చేసేటప్పుడు తగిన సేఫ్టీ జాగ్రత్తలు పాటించాలని ఏడిఈ సుధీర్ బాబు సిబ్బందికి సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కా ర్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయలంలో విద్యుత్ భద్రత వారోత్సవాలను నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ లైన్లు,పరికరాల మరమ్మతులను చేసే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు వివరించారు.సిబ్బందికి సేఫ్టీ కిట్లు,ఇతర పరికరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి,కోహెడ మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌పి జానకి షర్మిలను కలిసిన నూతన డిఎస్‌పి



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్ సబ్ డివిజన్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డి.ఎస్.పి. పి.శ్రీనివాస్ ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయం లో, జిల్లా ఎస్‌పి డా.జి. జానకి షర్మిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన డిఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసి, విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అలాగే నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా స్పందించాలని తెలిపారు.

## ఘనంగా విద్యుత్ భద్రతా వారోత్సవాలు

### ఎస్ఇ సుభాష్ జాదవ్

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** గృహ వినియోగదారులు, ముఖ్యంగా రైతు సోదరులు తమ దైనందిన జీవితంలో విద్యుత్ పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుభాష్ జాదవ్ స్పష్టం చేశారు. విద్యుత్ ప్రమాద రహిత సమాజమే లక్ష్యంగా మే 1 నుండి 7 వరకు సర్కిల్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో వాల్ పోస్టర్లు కరపత్రాల ద్వారా గ్రామాలు, కాలనీల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వర్షాలు కురుస్తున్న సమయంలో తడిసిన విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు, స్విచ్ బోర్డులను తాకరాదని ఎస్ఇ హెచ్చరించారు. ఎక్కడైన విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, స్వయంగా వాటిని ముట్టుకోవద్దని కోరారు. ఇళ్ళలో బట్టలు ఆరవేసేందుకు ఇనుప తీగలకు బదులు ప్లాస్టిక్ దండెలను వాడటం సురక్షితమని, ఇంటి ముందు ఉండే రేకులు, గేట్లకు విద్యుత్ వైర్లు తాకకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

వ్యవసాయ మోటార్లు, పంపు సెట్టు వాడే సమయంలో రైతులు తడి చేతులతో స్విచ్‌లు వేయకూడదని, ప్రతి మోటర్‌కు తప్పనిసరిగా నాణ్యమైన ఎర్తింగ్ ఉండాలని సుభాష్ జాదవ్ తెలిపారు. ట్రాన్స్‌పార్మర్ల వద్ద ఫ్యూజులు వేయడం, ఏబి స్విచ్‌లు ఆపరేట్ చేయడం వంటి పనులు రైతులు స్వయంగా చేయకూడదని, కేవలం లైన్‌మెన్ సహాయం మాత్రమే తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే పంట పొలాల వద్ద అడవి పందుల నివారణకు విద్యుత్ ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయడం చట్టరిత్యా నేరమని, దీనివల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇనుప కూలర్లు ఆన్‌లో ఉండగానే నీళ్ళు పోయడం, సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి మాట్లాడటం వంటి పనులు ప్రాణాపాయానికి దారితీస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐఎస్ఐ మార్కు ఉన్న విద్యుత్ పరికరాలను మాత్ర మే వాడాలని, వైరింగ్ పనులను అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ల చేతనే చేయించుకోవాలని కోరారు. ఎటువంటి విద్యుత్ అత్యసవసర పరిస్థితుల్లోనైనా 1912 అనే టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని ఎస్ఇ సూచించారు.

# బెంగాల్‌లో అఖండ విజయంపై బిజెపి సంబరాలు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ అఖండ విజయం సాధించిన సందర్భంగా బీజేపీ తొర్రూరు అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు పైండ్ల రాజేశ్, గట్టు రాంబాబుల ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం వద్ద బీజేపీ నాయకులు స్వీట్లు తినిపించుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసి బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ప్రజలు బీజేపీకి అఖండ మెజార్టీ అందించారని తెలిపారు. నరేంద్రమోడీ నాయకత్వం ఈ దేశానికి శ్రీరామ రక్ష అని అన్నారు. బీజేపీ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ సొంత గడ్డపై బీజేపీ జెండా ఎగుర వేయడం వారికి ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు అలిసేరి రవి బాబు, మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, గుగులోతు భాస్కర్, అమ్మాపురం ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, గడల శేఖర్, దూకుంట్ల విజయ, వెలగపూడి శోభారాణి, సీహెచ్.విజయ్‌కుమార్, గుండా సురేశ్, గట్ల భరత్, గంధం రాజు, కొండపల్లి శ్రీను, బండి శ్రీనివాస్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చల్లా నాగార్జున రెడ్డి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వడుప్సా(ట్రస్మా) వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా చల్లా నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో గల్ విజ్‌డమ్ హైస్కూల్‌లో జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం వడుప్సా వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం ఎన్నికల పరిశీలకులు ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగొమ్ముల రమేష్ రావు సమక్షంలో ఎన్నికల కన్వీనర్ ఎస్ కొమురయ్య, కో కన్వీనర్ పి వెంకట్‌రెడ్డిలు 2026..2028 సంవత్సరానికి గాను ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్ష పదవికి 3, ప్రధాన కార్యదర్శి పదవికి 2, కోశాధికారి పదవికి 3 నామినేషన్లు రాగా, పోలింగ్ జరిగిన తర్వాత పోలైన ఓట్లను లెక్కించగా వెలువడిన ఫలితాలలో నూతన కమిటీకి జిల్లా అధ్యక్షునిగా చల్లా నాగార్జున రెడ్డి (విద్యోదయ హైస్కూల్, నెక్కొండ), ప్రధాన కార్యదర్శిగా బాషెట్టి వెంకటేశ్వర్లు(సన్ రైజ్ గ్రామర్ స్కూల్, వరంగల్), కోశాధికారిగా మచ్చిక వెంకటేశ్వర్లు(శ్రీ రత్న విద్యాలయం, మొండ్రాయి) విజయం సాధించారు. అనంతరం వారిచే ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఓట్లు వేసి గెలిపించిన కరస్పాండెంట్లకు పేరు పేరుగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన నూతన కమిటీ పిఏస్టిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూపాల్‌రావు, సమ్మిరెడ్డి, ఎంక్యూఏ బేగ్, కమలాకర్ రావు, జిల్లా నాయకులు చంద్రారెడ్డి, రాంపెల్లి రవి, సూర్యనారాయణ, రాజేందర్, రాధాకృష్ణ, అశోక్, డివిజన్ అధ్యక్షులు పాశికంటి రమేష్, సింగారపు రాజు, ఎర్రబెల్లి హరికుమార్, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 120 మంది కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# పురుగుల మందు డబ్బాతో ప్రజావాణికి మహిళ

### కులబహిష్కరణ చేశారని ఆవేదన

**ప్రజాపక్షం/ నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం అనూహ్య సంఘటన నెలకొంది. మాక్లూర్ మండలం ఢీకంపల్లికి చెందిన చిన్మల నల్ల అనే మహిళ పురుగుల మందు డబ్బాతో ప్రజావాణికి రావటం కలకలం లేపింది. ప్రజావాణి సమావేశ మందిరంలోకి వెళుతున్న క్రమంలో తనిఖీ చేసిన పోలీసులు పురుగుల మందు డబ్బాను స్వాధీనం చేసుకోవటంతో ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా సదరు బాధిత మహిళను వివరణ కోరగా గత కొన్ని సంవత్సరాల నుంచి తమ కుటుంబాన్ని గ్రామం నుండి వెలివేశారని ఏ కార్యక్రమం జరిగిన కనీసం ఇంట్లో ఎవరైనా చనిపోయినా కూడా గ్రామం నుంచి ఎవరు రాకుండా కట్టడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావాణికి వచ్చి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తమను పట్టించుకునే వారే లేరని ఇప్పటివరకు ముగ్గురు కలక్టర్లు మారిన తమ సమస్య తీరలేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యను తీర్చాలని ఉన్నతాధికారులను కోరారు. అనంతరం పోలీసులు సదరు మహిళతో పాటు వచ్చిన ముగ్గురు మహిళలను సముదాయించి కారులో ఎక్కించుకుని పై అధికారుల వద్దకు తీసుకెళ్లారు.

# దిలావర్‌పూర్‌లో రైతు వారోత్సవాలు

**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలోని సోమవారం రోజున రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంటలకు వాడే క్రిమి సంహారక మందులు, కలుపు నియంత్రణ మందులు వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని కలుపు నియంత్రణ మందులు అధిక మోతాదులో వాడడం వల్ల నేల సారవంతం కోల్పోవడం జరుగుతుందని అలాగే పంటలపై వాడే క్రిమి సంహారక మందులు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని లేని యెడల అనారోగ్య సమస్యలు రావడం జరుగుతుందని తెలిపారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకొని తగిన ఎరువులను వాడాలని ఎరువులు అధిక వినియోగం వల్ల నేల దెబ్బతినడం జరుగుతుందని తెలిపారు. రైతులు క్రిమి సంహారక మందల వినియోగం తగ్గించి సహజయంగా తయారు చేసే జీవామృతం, ఎరువులు వాడాలని తెలిపారు. రైతులు వ్యవసాయంలో అధిక దిగుబడులు రావడానికి నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని లేని పక్షంలో నాసిరకం, విత్తనాల వల్ల దిగుబడులు రాక పెట్టిన పెట్టుబడి నష్టపోవడం జరుగుతుందని లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేయాలని రసీదు పొందాలని తెలిపారు. రైతులు వ్యవసాయంలో యంత్రీకరణ పరికరాల వల్ల తక్కువ సమయంలో ఎక్కువ పనిచేయడం జరుగుతుందని కలుపు నియంత్రణకు పవర్ వీడర్, మందుల పిచికారికి డ్రోన్ వాడడం వల్ల సమయం ఆదా అవుతుందని తెలిపారు. రైతులు యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువులకు బదులుగా నానో యూరియా, నానో డిఏపి వాడాలని శాస్త్రీయ పద్ధతిలో రైతులకు అవగాహన కల్పించారు. రైతులను శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనీల్ కుమార్, ఏఓలు, రైతులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ జాతరలో నేడు బండ్లు బోనాలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ గ్రామంలో ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఈనెల 3వ తేదీ నుండి కొనసాగుతున్నాయి. ప్రతీ యేడు ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నేడు మంగళవారం అమ్మవారికి బండ్లు బోనాలు, రాత్రి అచ్చంపేట్ వారిచే భాగవతం, ఈనెల 6న బుధవారం కుస్తీపోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆఖరి కుస్తీ విజేతకు 3500ల నగుద బహుమతి ఉంటుందనిరాత్రి 9 గం.లకు రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లిఖార్జున్, ఏఎంసీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి యం.బలరాం, మాగి సర్పంచు మణెమ్మ, తదితరులందరి సహాయ సహకారాలతో ఎల్లమ్మ జాతరను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని ధర్శించుకుని ఆమె కృపాకటాక్షాలు పొందాలని ఆలయ అధ్యక్షుడు బంగ్ల ప్రవీణ్‌కుమార్ కోరారు.

## రేపు నిర్మల్ జిల్లాలో మెగా జాబ్‌మేళా

### కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడి

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఈ నెల 6వ తేదీన జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదిలాబాద్‌లోని కె.ఆర్.కె. కాలనీలో గల మైనారిటీ గురుకుల ప్రాంగణంలో ఈ ఉద్యోగ మేళా నిర్వహించబడుతుందని , నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో ఐటి, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్, ఫార్మా, రిటైల్, బ్యాంకింగ్ ఫైనాన్స్, మార్కెటింగ్ మరియు సేవా రంగాలకు చెందిన పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. 10వ తరగతి నుండి పిజి వరకు, అలాగే ఐటిఐ, డిప్లొమా, బిటెక్, ఎంబిఏ వంటి వివిధ రకాల విద్యార్హతలు కలిగిన యువతీ యువకులందరికి వారి అర్హతలకు తగ్గట్టుగా అనేక ఉద్యోగ అవకాశాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను https:// satg.telangana.gov.in/prajapalana/ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే సమయంలో అభ్యర్థులు తమ బయోడేటా విద్యార్థల ధృవపత్రాలు , ఆధార్‌కార్డు మరియు గతంలో ఎక్కడైనా పనిచేసిన అనుభవం ఉంటే ఆ పత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, ఇతర సందేహాల కోసం నిర్మల్ డివైఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డిని 9346655441 నెంబర్‌లో సంప్రదించవచ్చని కలెక్టర్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## పవార్ రామారావు పటేల్ హయాంలోనే సాగునీటి రంగం అభివృద్ధి



**ప్రజాపక్షం / భైంసా :** ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హయాంలోనే సాగునీటి రంగం అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్ అన్నారు. సోమవారం భైంసా మండలంలోని ఇలేగాం గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో చెరువు మరమ్మతులకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సిరాల ప్రాజెక్ట్‌కు నిధులు మంజూరు చేయించి, స్వల్పకాలంలోనే పునర్నిర్మించి సాగునీటిని అందించారన్నారు. అదే విధంగా ఇంకో చెరువు కట్ట తెగిపోతే దాన్ని నిర్మించడం జరిగిందన్నారు. దశల వారి గా గ్రామ అభివృద్ధికి నిధులు ఇస్తున్నందుకు ఎం.ఎల్.ఏ.కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ , ఇరిగేషన్ ఏ.ఇ. మనోజ్ కుమార్, నాయకులు శివాజీ పటేల్, వార్డు సభ్యులు, కొండిబా, రాజు, మాజీ ఎంపిటిసి సుభాష్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.